PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

సోమవారం 13-04-2026 | పేజీలు : 6 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 219 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# వెనక్కి వచ్చి..

## రాహుల్‌తో మోదీ మాటామంతి

- సందర్భం: జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంట్ లోని 'ప్రేరణా స్థల్' వద్ద నివాళు లర్పించేందుకు నేతలందరూ హాజరయ్యారు.
- అరుదైన దృశ్యం: రాజకీయంగా ఎప్పుడూ విమర్శలు చేసుకునే మోదీ, రాహుల్ గాంధీ ఒకరినొకరు పలకరించుకోవడం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.
- ముఖ్య అతిథులు: ఈ కార్యక్రమంలో రాష్ట్రపతితో పాటు స్పీకర్ ఓం బిర్లా, జేపీ నడ్డా మరియు ఇతర ప్రముఖ నేతలు పాల్గొన్నారు.
- ప్రత్యేక పలకరింపు: అందరినీ పలకరించి ముందుకు వెళ్లిన ప్రధాని మోదీ, మళ్లీ వెనక్కి వచ్చి మరీ రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా కొద్దిసేపు ముచ్చటించడం అందరి దృష్టిని ఆకర్షించింది.



పార్లమెంట్ ప్రాంగణంలో శనివారం ఉదయం ఓ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ఎప్పుడూ ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకొనే ప్రధానమంత్రి మోదీ- కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీతో కొద్దిసేపు ముచ్చటించారు. ఆ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా నివాళు లర్పించేందుకు రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు నాయకులు పార్లమెంట్ ప్రాంగణంలోని ప్రేరణా స్థల్‌కు వచ్చారు. పేజి 2లో ▶

## రోడ్డు పక్కన కూర్చొని..

# పరీక్ష రాసి



బిహార్ లో జరిగే పరీక్షలు ప్రతిసారీ చర్చనీయాంశం అవుతున్నాయి. ఇటీవల విమానాశ్రయ రన్‌వేపై కొందరు పరీక్షలు రాస్తుండగా తీసిన వీడియోలు వైరల్ అయిన సంగతి తెలిసిందే. తాజాగా కొందరు విద్యార్థులు తరగతి గదిలో కాకుండా.. ఏకంగా రోడ్డు పక్కన కూర్చొని పరీక్ష రాస్తున్న దృశ్యాలు వెలుగులోకి వచ్చాయి. పేజి 2లో ▶

# కాల్పుల విరమణ తర్వాత..
# భారత్‌కు తొలి ఎల్పీజీ ట్యాంకర్..!



గల్ఫ్ నుంచి భారీ ఎల్పీజీ లోడ్‌తో భారత్‌కు బయల్దేరిన మరో నౌక 'జగ్ విక్రమ్' హర్మూజ్ (ఎశీతీఎబఓ) జలసంధిని సురక్షితంగా దాటింది. శుక్రవారం అర్ధరాత్రి తర్వాత జలసంధిని దాటిన ఈ నౌక ఈ మధ్యాహ్నానికి గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లోకి ప్రవేశించింది. మరికొద్ది రోజుల్లో ఇది భారత్‌కు చేరుకోనుంది. అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణ ప్రకటించిన తర్వాత హర్మూజ్‌ను దాటిన మొట్ట మొదటి నౌక ఇదే. ఈ గ్యాస్ ట్యాంకర్ 20,000 టన్నుల ఎల్పీజీని తీసుకురానుంది. పేజి 2లో ▶

## పూలే జయంతి సందర్భంగా సిఎం

# రేవంత్ నివాళి



మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.

# దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

## నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం

**2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు**
**42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్**
**బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం**
**రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి**



కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. పేజి 2లో ▶

## ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం అప్పన్న చందనోత్సవం: మంత్రి ఆనం



సింహాచలం: ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామి చందనోత్సవం నిర్వహిస్తామని ఏపీ దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. అనువంశిక ధర్మకర్త అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులకు తొలుత నిజరూప దర్శనం కల్పిస్తామన్నారు. సింహాచలం చందనోత్సవ ఏర్పాట్లపై మంత్రులు అనిత, బాలవీరాంజనేయస్వామితో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. భక్తులు స్లాట్‌ల ప్రకారమే దర్శనాలకు రావాలని సూచించారు. పేజి 2లో ▶

# న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

## హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడి




చట్టాలు, న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఆంధ్రప్రదేశ్ హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. పబ్లిక్ ప్రాసిక్యూషన్ అంటే ఒక గౌరవమని ఉద్ఘాటించారు. పోక్సో కేసుల్లో బెయిల్ రాకుండానే శిక్ష పడుతుందని స్పష్టం చేశారు. పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ సమన్వయంతో పని చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. శనివారం విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ ప్రాసిక్యూషన్ విభాగం ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా, బానిస కార్మిక వ్యవస్థ (రద్దు) చట్టం, 1976పై ఒక రోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌కు ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ రామకోటేశ్వరరావు, 200 మంది ప్రాసిక్యూషన్ అధికారులు పాల్గొన్నారు. వివిధ కేసుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పబ్లిక్ ప్రాసిక్యూటర్స్‌ను సత్కరించారు. అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడారు. సమాజానికి ఉపయోగపడేది ఈ వర్క్‌షాప్ అని చెప్పుకొచ్చారు. ఆపరేషన్ ట్రేస్‌లో భాగంగా 900 మంది పిల్లలను రక్షించామని వివరించారు. పేజి 2లో ▶

# పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

- సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన
- సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు

పేజి 2లో ▶



## ప్రేమ జంటల వీడియోలు.. మాచర్ల ఏఎస్పై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు



మాచర్ల: పల్నాడు జిల్లా మాచర్ల ఏఎస్పై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఆయన్ని సస్పెండ్ చేస్తూ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రేమజంటల వీడియోలు తీసి బెదిరించి శ్రీనివాస్ డబ్బు వసూలు చేస్తున్నట్లు గుర్తించారు. పేజి 2లో ▶

## అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు




కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న అంబులెన్స్‌ను వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. పేజి 2లో ▶

## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్ ఆసక్తికర కామెంట్లు

అమరావతి: మంత్రి టీజీ భరత్ వ్యాయామం చేస్తూ బల్లపైకి ఎగురుతున్న వీడియోపై మంత్రి నారా లోకేశ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అడ్డంకులు అధిగమిస్తున్నారంటూ లోకేశ్ ఎక్స్‌లో సరదా పోస్టు పెట్టారు.



పేజి 2లో ▶

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే:



2లో..

# సంపాదకీయం

## పూలే వికసిత భారత్‌కు దారిదీపం

ఏప్రిల్ 11 నేడు. మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. భారతదేశపు అగ్రశ్రేణి సంఘ సంస్కర్తల్లో ఒకరు, తరతరాలకూ మార్గదర్శిగా నిలిచిన క్రాంతిపథగామి మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి నేడు. ఆయన ద్విశతాబ్ది జయంత్యుత్సవాల ప్రారంభం నేపథ్యంలో, ఈ ఏడాది మరింత విశిష్టతను సంతరించుకున్నది.

మహాత్మా పూలే గొప్ప సంఘసంస్కర్త. అంతేకాదు.. నైతిక స్థైర్యం, నిరంతర సత్యాన్వేషణ, సామాజిక శ్రేయస్సు పట్ల అచంచలమైన అంకితభావం కలబోసిన ఉదాత్త జీవితం ఆయనది. ఎన్నో సంస్థలను నెలకొల్పి, ఎన్నో ఉద్యమాలకు సారథ్యం వహించి చిరస్మరణీయులయ్యారు పూలే. ఆయన రేకెత్తించిన సరికొత్త ఆశలు, దేశ ప్రజల్లో నింపిన ఆత్మవిశ్వాసం, మన నాగరికతా పరిణామక్రమంలో ఆయన చేసిన అసమానమైన సేవలూ... నేటికీ లక్షలాది మందికి స్ఫూర్తిని అందిస్తున్నాయి.పుణ్యభూమి మహారాష్ట్రలో 1827లో మహాత్మా పూలే జన్మించారు. అతి సామాన్య నేపథ్యం నుంచి ఎదిగారాయన. కానీ తొలినాటి కష్టాలేవీ ఆయన అభ్యాసానికీ, ధైర్యానికీ, సామాజిక నిబద్ధతకూ అడ్డుగోడలు కాలేకపోయాయి. సవాళ్లు ఏవైనా సరే-- నిశ్చేష్టులుగా ఉండిపోకుండా.. కష్టపడి జ్ఞానాన్ని ఆర్జించి, ఆ సమస్యలను పరిష్కరించుకోవాలన్న దృఢ సంకల్పమే ఆయనలో ఎన్నడూ తొణికిసలాడేది. విద్యార్థి దశ నుంచే జ్యోతిరావు పూలేలో అపారమైన జిజ్ఞాస ఉండేది. నిరంతర అధ్యయనశీలి. తన వయసు పిల్లల స్థాయికి మించిన పుస్తకాలను చదివేవాడు. "మనం ఎంత ప్రశ్నిస్తే అంత జ్ఞానాన్ని పొందుతాం" అని తర్వాతి కాలంలో ఆయనే చెప్పారు. చిన్ననాటి నుంచే ఆయనకు అలవడిన ఆ సత్యాన్వేషణ దృక్పథం ఎక్కడా రాజీపడకుండా జీవితాంతమూ కొనసాగింది.

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది  అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్  నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు.

ఽయోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు.  ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు.

భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు.  కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే

## అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

మొదటిపేజీ తరువాయి

**ప్రమాదంలో ఇద్దరు మృతి..ఒకరికి గాయాలు**

ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ సలేహ భాను(63), అంబులెన్స్ డ్రైవర్ షేక్ సర్దార్ (35) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. పేషెంట్ భర్త సైఫుల్లా ఖాన్ (76) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. సలేహ భాను ఆరోగ్యం క్షీణించడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఆదిలాబాద్‌లోని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అంబులెన్స్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతి వేగం వంటి ఆరోపణలతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

## మంత్రి టీజీభరత్ వీడియోపై లోకేశ్ ఆసక్తికర కామెంట్లు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో పెట్టుబడులను ఆకర్షించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడిదారులకు వేగవంతమైన సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రాన్ని దేశంలోనే ఉత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా నిలపాలనేది ప్రభుత్వం లక్ష్యమని లోకేశ్ స్పష్టంచేశారు.

## రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే:

మొదటిపేజీ తరువాయి

ఇబ్రహీంపట్నం: రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితుల్లో మంచి పాలన అందించాల్సిన అవసరముందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. రానున్న ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని ఇబ్రహీంపట్నంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతులకు రుణమాఫీ డబ్బులు ఇవ్వలేదన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. వాటిని ఎంత వరకు అమలు చేసిందని ప్రశ్నించారు." సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీకి ఎన్నిసార్లు వెళ్లారో.. ఎందుకు వెళ్తున్నారో ప్రజలకు తెలుసు. కాంగ్రెస్ ప్రభుత్వ అరాచకాలు అన్నీ ఇన్నీ కాదు. యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని ఊరించి.. గద్దెనెక్కి గడిచిన రెండున్నరేళ్లలో 11వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. స్కూటీలు, నెలకు రూ.2,500 ఇస్తామని చెప్పి మహిళలను కూడా మోసం చేశారు. రెండు నెలల పింఛను ఇవ్వకుండా వృద్ధులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం మోసగించింది. గడిచిన 28 నెలల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమీ లేదు" అని కేటీఆర్ విమర్శించారు.

## ప్రేమ జంటల వీడియోలు.. మాచర్ల ఏఎస్సై శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు

మొదటిపేజీ తరువాయి

వీడియోలు చూపించి, కోరిక తీర్చాలంటూ యువతులు, మహిళలను వేధిస్తున్నట్లు తేలడంతో ఉన్నతాధికారులు చర్యలకు ఉపక్రమించారు. ఏఎస్సై నిర్వాకాల వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవ్వడం తీవ్ర చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ అంశం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో విచారణ జరిపి చర్యలు చేపట్టారు.

అసలేం జరిగిందంటే..

మాచర్ల నియోజకవర్గంలోని పర్యాటక ప్రదేశాలకు ప్రేమికులు ఎక్కువగా వస్తుంటారు. కళాశాల విద్యార్థులు కూడా సరదాగా గడిపేందుకు వస్తుంటారు. వారిని సదరు ఏఎస్సై వీడియోలు తీయిస్తూ.. స్టేషన్‌కు పదండి అంటూ భయపెట్టి నగదు వసూలు చేసేవారు. అంతటితో ఆగక.. తన కోరిక తీర్చాలంటూ యువతులను బెదిరించేవారు. మాచర్ల మండలం జమ్మలమడకకు చెందిన ఓ ఆటోడ్రైవర్ చేత ఈ వీడియోలు తీయించేవారు. జంటలు సన్నిహితంగా ఉన్న వీడియోలు తీసి, బెదిరించి డబ్బు వసూలు చేసేవారు. మాచర్లలో ఓ వ్యాపారి ఓ మహిళతో సన్నిహితంగా ఉన్న వీడియో తీసి, వారిని బెదిరించి పలు దఫాలుగా డబ్బు వసూలు చేశారు. అదే స్టేషన్‌లో పనిచేస్తున్న ఎస్సై, కానిస్టేబుల్ సైతం ఇదే పంథాలో వెళుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

## న్యాయవ్యవస్థపై ప్రజలకు నమ్మకం పెరిగింది

మొదటిపేజీ తరువాయి

వివిధ దేశాల్లో చిక్కుకున్న180 మందిని కూడా రక్షించామని తెలిపారు. పోలీస్ శాఖలో కూడా నూతన టెక్నాలజీతో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. పోలీస్ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పటిష్ఠంగా ఉంటేనే.. ప్రజాస్వామ్యం పటిష్ఠంగా ఉంటుందని హోం మంత్రి అనిత పేర్కొన్నారు.

## ప్రభుత్వ నియమాల ప్రకారం సింహాచలం అప్పన్న చందనోత్సవం: మంత్రి ఆనం

మొదటిపేజీ తరువాయి



అప్పటికప్పుడు వచ్చే భక్తులకు కొన్ని ఇబ్బందులు రావొచ్చని తెలిపారు. ఒకసారి క్యూలైను నిండితే 25వేల మంది దర్శనాలు చేసుకోవచ్చని అన్నారు. ఈసారి 70శాతం టికెట్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతామన్నారు. సింహాచలం క్షేత్రంలో ఈ నెల 20న చందనోత్సవం జరగనుంది. ఆ రోజు దాదాపు 1.50 లక్షల మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునే అవకాశముందని అధికారులు అంచనా వేస్తున్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన చర్యలు తీసుకోవాలని హోం మంత్రి అనిత అధికారులకు సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సామాన్య భక్తుల దర్శనాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.

## వెనక్కి వచ్చి.. రాహుల్‌తో మోదీ మాటామంతి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా అక్కడే ఉన్న లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభాపక్ష నేత జేపీనడ్డా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇతర నేతలను మోదీ పలకరించి, ముందుకువెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్ గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. ప్రస్తుతం పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. భాజపా, కాంగ్రెస్ పార్టీలు ఒకదానిపై ఒకటి తీవ్ర విమర్శలు చేసుకుంటున్న ఈ సమయంలో వీరిమధ్య చోటుచేసుకున్న ఈ చిన్నపాటి సంభాషణ ఆకట్టుకుంటోంది.

## రోడ్డు పక్కన కూర్చొని.. పరీక్ష రాసి

మొదటిపేజీ తరువాయి

వారి పక్కనుంచే వాహనాలు కూడా వెళ్తుండటం గమనార్హం. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్ అవుతోంది.

బిహార్‌లోని సివాన్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. ఒక ప్రైవేటు కోచింగ్ ఇన్‌స్టిట్యూట్ తమ విద్యార్థులకు ఇటీవల పరీక్షలు నిర్వహించింది. అయితే, సరైన సదుపాయాలు లేకపోవడంతో తరగతి గదిలో కాకుండా.. విద్యార్థులు రోడ్డుకు ఇరువైపులా కూర్చొని పరీక్ష రాయాల్సివచ్చింది. అందులో కొందరు మోకాళ్లపై కూర్చొని.. మరికొందరు నిల్చొని పరీక్షలు రాశారు. ఈ ఘటనను ఎవరో వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయగా.. తాజాగా అది చక్కర్లు కొడుతోంది. దీనిపై నెటిజన్లు విభిన్నంగా కామెంట్లు చేస్తున్నారు. ప్రభుత్వం పాఠశాలలను సరిగ్గా నిర్వహించకపోవడం వల్లే.. ప్రైవేటు కోచింగ్ సెంటర్లకు డిమాండ్ పెరిగిపోతుందని కొందరు మండిపడుతున్నారు. వాటిలో కనీస సదుపాయాలు కూడా ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా.. విద్యార్థులు తరగతులకు హాజరవుతూ, చదువుపై శ్రద్ధ చూపడాన్ని మరికొందరు ప్రశంసిస్తున్నారు.

## కాల్పుల విరమణ తర్వాత.. భారత్‌కు తొలి ఎల్పీజీ ట్యాంకర్..!

మొదటిపేజీ తరువాయి

జలసంధిని దాటడానికి అనుమతి కోసం జగ్ విక్రమ్ వారం రోజులకు పైగా గల్ఫ్ జలాల్లో ఎదురుచూసినట్లు షిప్పింగ్ డేటా నివేదికలు వెల్లడించాయి. ఈ ట్యాంకర్ ముంబయిలోని గ్రేట్ ఈస్టర్న్ షిప్పింగ్ కంపెనీ యాజమాన్యానికి చెందినదిగా తెలుస్తోంది.

మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు పర్షియన్ గల్ఫ్‌లోనే ఉన్నాయని.. త్వరలో అవి కూడా ఇదే మార్గం గుండా భారత్‌కు చేరుకునే అవకాశం ఉందని నివేదికలు పేర్కొన్నాయి. వాటిలో ఒక ఎల్పీజీ గ్యాస్ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ ట్యాంకర్, ఒక రసాయన ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటైనర్ నౌకలు, రెండు బల్క్ క్యారియర్లు, మూడు ఇతర నౌకలు ఉన్నట్లు తెలుస్తోంది

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

మొదటిపేజీ తరువాయి

పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్  ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్న్ి ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ

డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## తెలుగు రాష్ట్రాల ఐటిడిఎల బలోపేతం

### ఒకరోజు కార్యశాలలో కేంద్ర  డైరెక్టర్ సమీక్ష

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఐటీడీఏల  బలోపేత చర్యలపై కేంద్ర ప్రభుత్వం, గిరిజన మంత్రిత్వ శాఖ, హైదరాబాద్ లోని మాసబ్ టాంక్ లో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో కార్యశాల నిర్వహించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ డా. వర్నాలి డేకా హాజరయ్యారు.సమావేశంలో ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియచేస్తూ డా. వి. సముజ్వల, సంచాలకులు, గిరిజన సాంస్కృతిక – శిక్షణా సంస్థ ఈ కార్యశాలకు  తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలనుండి హాజరైన గిరిజన సంక్షేమ శాఖ, ఐటిడిఎ అధికారులకు స్వాగతంపలికారు. ఐటీడీఏల ప్రస్తుత పరిస్థితి, వాటి బలోపేతం, విభిన్న రాష్ట్రాలలో అమలు అవుతున్న విధానాలలో తేడాలు, నిధుల వినియోగ విధానాలు వంటి అంశాలపై చర్చ జరిగింది. ఐటీడీఏల ద్వారా విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, మౌలిక వసతుల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టాలని భావించారు.

గిరిజన ప్రాంతాలలో జీవనోపాధి అవకాశాలను పెంపొందించడానికి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు శిక్షణ, క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిన అవసరాన్ని గుర్తించారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ ద్వారా యువతకు శిక్షణ అందించడం పై చర్చ జరిగింది. గిరిజన హక్కుల పరిరక్షణ, అటవీ హక్కుల చట్టం అమలు, భూమి సమస్యల పరిష్కారం, వలసల నియంత్రణ వంటి అంశాలపై కూడా సమగ్ర చర్చ జరిగింది. గ్రామ స్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. గిరిజన విద్యా అభివృద్ధిలో భాగంగా స్థానిక భాషలలో ప్రాథమిక విద్య, కెరీర్ గైడెన్స్, మరియు ఆశ్రమ పాఠశాలల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని

# ప్రజా సమస్యల పరిష్కారానికే సీపీఐ ఇంటింటా ప్రచారం.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తామని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ అన్నారు. సిపిఐ ఇంటింటా ప్రచారంలో భాగంగా ఆదివారం కొమురవెల్లి, అయినాపూర్ గ్రామాలలో సిపిఐ మండల సమితి ఆధ్వర్యంలో పార్టీ పోరాటాలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దున్నే వాడికి భూమి కావాలని 10లక్షల ఎకరాల భూములు పేదలకు పంచిన ఘనత సీపీఐ పార్టీ దేనన్నారు. ఆ పోరాటంలో నాలుగున్నర వేల మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేసిన గొప్ప చరిత్ర ఎర్రజెండాకు దక్కిందని అన్నారు.



దేశ స్వాతంత్ర్య ఉద్యమం, ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కీలకపాత్ర పోషించి ఎంతోమంది కమ్యూనిస్టులు పోలీసు నిర్బంధాలు, జైలు జీవితాలు గడిపి కీలకపాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఎర్రజెండగా ప్రజల మధ్యలో ఉంటూ కార్మికులకు,రైతు కూలీలు, విద్యార్థి, యువజన నిరుద్యోగుల సమస్యల సాధన కోసం ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ ప్రాంత ప్రజల చిరకాల కోరిక రెవెన్యూ డివిజన్ సాధన, చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణకై జేఏసీలో సిపిఐ భాగస్వాములై గత పది సంవత్సరాలుగా ఉద్యమిస్తున్నప్పటికీ నాటి నేటి పాలకవర్గ ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు ఈ ప్రాంత అధికార కాంగ్రెస్ పార్టీ నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డిని ఒప్పించి డివిజన్ ఏర్పాటుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, మండల కార్యదర్శి కుడిక్యాల బాల్ మోహన్, సహాయ కార్యదర్శి బూరుగు సత్తయ్య గౌడ్, డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, నంగి కనకయ్య, సుంకోజు రజిత,గూడెపు సుదర్శన్, పోనుగోటి శ్రీనివాస్ రెడ్డి, బింగి పోషయ్య, మల్లం అంజయ్య, ఎస్. వెన్నెల, రమేష్, చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతిపై సీఎం రేవంత్ విచారం

మేకార్తి దినపత్రిక,, ఏప్రిల్ 12: హైదరాబాద్

ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆశా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని అన్నారు.

ఆశా భోంస్లే గొంతు అమరం: మంత్రి కోమటిరెడ్డి

లెజెండరీ గాయని ఆశా భోంస్లే మరణంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆశా భోంస్లే మరణం కేవలం సినీ రంగానికే కాకుండా, యావత్ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. ఏడు దశాబ్దాలకు పైగా వేల సంఖ్యలో పాటలు పాడి.. సంగీత ప్రియులను అలరించిన ఆమె గొంతు అమరం అంటూ కీర్తించారు. ఆశా భోంస్లే శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ సాంగ్స్ వరకు, అన్ని భాషల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప గాయని అన్నారు. సంగీత రంగంలో ఆమె సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆమెను 'దాదాసాహెబ్ ఫాల్కే', 'పద్మ విభూషణ్' వంటి




అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని గుర్తు చేశారు..

# దుర్గమ్మ బొడ్రాయి పండుగ కార్యక్రమంలో పాల్గొన్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని దానం పల్లి గ్రామంలో దుర్గామాత ప్రథమ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బొడ్రాయి పండగ కార్యక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని, దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దుర్గమ్మ తల్లికి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఉత్సవం గ్రామంలో సామరస్యం,



భక్తి భావాలను మరింత పెంపొందించింది. ఈ సందర్భంగా జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి భక్తులతో మాట్లాడుతూ, "దుర్గామాత అనుగ్రహం మనందరికీ ఆరోగ్యం, సుఖశాంతులు కలగాలని కోరుకుంటున్నాను. గ్రామాభివృద్ధి మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాలు కలిసి సాగాలి" అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దుర్గామాత ప్రథమ వార్షికోత్సవం గ్రామంలో మరపురాని అనుభూతిని మిగిల్చిందన్నారు.ఇలాంటి సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో మంచి సందేశాన్ని అందిస్తాయి. దానం పల్లి గ్రామ బొడ్రాయి పండగ విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**– రోజు నూతన గృహప్రవేశ ప్రారంభోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు**

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని దోసల గూడెంలో ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టి లబ్ధిదారునికి 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగింది. దానిలో భాగంగా ఈరోజు దోసలగూడెంలో బరిగేల సుమలత గారు నూతన గృహప్రవేశం చేస్తున్న సందర్భంగా లబ్ధిదారుల కుటుంబ సభ్యులతో రిబ్బను కట్ చేయించి వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి కానుక నూతన పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ తనకు ఇల్లు మంజూరు చేసి గూడు కల్పించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రుణపడి ఉంటానని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ నెంబర్ లక్కం నాంపల్లి జిల్లా కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్యాల రాజ్ వీర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ మండల సోషల్ మీడియా కన్వీనర్ గౌరీ శంకర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపగారి



లక్ష్మీనారాయణ గౌడ్, బంగ్లా రాజు గౌడ్ గొల్ల నిశాంత్ దోసలరామచంద్రం బంటు ప్రసాద్ మాజీ సర్పంచ్ అక్క పెల్లిబాలయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నూర్జహాన్ కి విప్లవ జోహార్లు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ .

పీడిత ప్రజల కోసం నిరంతరం పని చేసి, ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొని కార్మిక ఉద్యమాలకు నాయకత్వం వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించిన వీరవనిత కామ్రేడ్ నూర్జహాన్ కి విప్లవ జోహార్లు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ మరణించిన సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నిజాంబాద్ జిల్లా కార్మిక ఉద్యమ నాయకురాలు కామ్రేడ్ నూర్జహాన్ చిత్రపటానికి ఆదివారం రోజున



చేర్యాల సిపిఎం కార్యాలయంలో పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ కామ్రేడ్ నూర్జహాన్ మరణం పార్టీకి కార్మిక ఉద్యమానికి తీరని లోటుగా భావిస్తున్నామని నూర్జహాన్ ఆశయాలను కొనసాగిస్తామని ఆశయ సాధన కోసం పోరాడుతామని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చేట్టి పల్లి సత్తిరెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, చేర్యాల పట్టణ కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, తుప్పతి రాజు, నంగి మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# దెబ్బలు తాకి వ్యక్తి మృతి.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

ఈ ఫోటోలో కనిపిస్తున్న వ్యక్తి తేదీ : 09.04.2026 రోజున చేర్యాలలో పట్టణంలో దెబ్బలు తాకి క్రిందపడి ఉండగా అతన్ని చేర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చాలా నీరసంగా ఉండడంతో సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. ఈ వ్యక్తి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించినాడు. ఇతను వయస్సు 70 సంవత్సరాలకు ఉంటాడు. ఈ వ్యక్తికి సంబంధించిన రక్తసంబంధికులు లేదా బంధువులు ఉన్నట్లయితే సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సంప్రదించగలరు.



# సి భక్తాంజనేయ నవగ్రహ భూమి పూజ చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా పాపని స్వామి ప్రతినిధి



సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణ కేంద్రంలోని శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నవగ్రహ మండప స్థాపనకై. భూమి పూజ చేసిన మన ప్రియతమ నాయకులు దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ సహకరిస్తామని, భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. స్థానిక ప్రజలు, పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారుబి.ఈ కార్యక్రమంలో దుబ్బాక మార్కెట్ కమిటీ చైర్మన్ కొంగరి రవి, వైస్ చైర్మన్ బొంగరం బాల్ రెడ్డి, సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్, దుబ్బాక పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దుబ్బాక పరశు రాములు, 18 వ వార్డు కౌన్సిలర్ శ్రీరామ్ సరస్వతి నరేందర్, 14వ వార్డు కౌన్సిలర్ తునికి సురేష్, కిసాన్ సేల్ జిల్లా నాయకులు మల్లు గారి రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు జిందం గాలయ్య, ఆత్మ కమిటీ డైరెక్టర్ దాసారం లక్ష్మి, దుబ్బాక పట్టణ మహిళా అధ్యక్షురాలు ఆలేటి సరోజన, జిల్లా సీనియర్ నాయకులు సోలిపేట ప్రసాద్ రెడ్డి కోమటిరెడ్డి పద్మా రెడ్డి గార్లు తదితరులు ఉన్నారు.

# వివాహానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేటలో జరిగిన కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకుడు మర్రిముస్త్యాల మాజీ సర్పంచ్ పుల్లం బిక్షపతి కుమార్తె పుల్లం జోష్ణ ఒ సాయి సుప్రీత్ గౌడ్ వివాహ వేడుకకు మన ప్రియతమ నాయకులు, జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో హాజరై వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# మా తల్లి మంద జ్యోతి - మా జాతిపిత మంద కృష్ణ మాదిగ కు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు.

మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ



భారతీయ సామాజిక న్యాయ పీఠం మీద ఆది దంపతులు సావిత్రీబాయి పూలే - జ్యోతిరావు పూలే ఆదర్శ దంపతులు రమాబాయి - బి ఆర్ అంబేద్కర్ ఆధునిక దంపతులు మంద జ్యోతి - కృష్ణ మాదిగ చరిత్రలో ఎప్పటికీ నిలిచి ఉంటారు. పోరుబాటను ఒకరు ఎత్తుకుంటే ఎడబాటును మరొక్కరు ఎత్తుకొని ఒకరికి ఒక్కరై నిలిచి...పీడిత ప్రజల విముక్తి కోసం జీవించిన త్యాగమూర్తులుగా, పుణ్య దంపతులుగా నిలిచారు.నేటి ఆధునిక తరానికి ఆదర్శంగా మిగిలారు.మహనీయుల వారసత్వాన్ని కొనసాగిస్తున్న మా తల్లి మంద జ్యోతి - మా జాతిపిత మందకృష్ణ మాదిగ కి పెళ్లిరోజు శుభాకాంక్షలు.మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి - డా.గోవిందు నరేష్ మాదిగ వీ౹రూా రాష్ట్ర అధ్యక్షులు.

# మేకార్తి దినపత్రిక, మీకు నేనున్నాను మీ సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ నేనుంటా ఓకేనా

నిప్పులాంటి నిజాలు గొంతు ఎత్తి చెబుతున్న ప్రశ్నలులి కలం గళం నిజాలు రాష్ట్రవ్యాప్తంగా ఆటంకం కొంతమంది జూనియర్ జర్నలిస్టులను అక్రిడేషన్ కార్డు ఉంటేనే మీకు హారత లేకుంటే మీరు అర్హులు కాదు ఆ విధంగా అనేసారికి భయాందోళన పడుతున్నారు తప్పని సరి అక్రిడేషన్ కార్డులు తీసుకోవాలి లేదంటే మీకు చాలా కష్టం అయితది అని కొంతమంది అంటూ ఉన్నారు. తస్మాత్ జాగ్రత్త మీ సమస్త పత్రిక మీకు ఐడి కార్డు ఉంటే సరిపోతుంది ఎవరికి భయపడకండి కొంతమంది అదే విధంగా చెప్పుతూ ఉంటారు మీకు మీ ఐడి కార్డు ఎక్కడికి పోయినా అర్హులే మీకు ఎవరన్న వేధిస్తే అతనిపై పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయండి వేధిస్తున్నాడని ధైర్యంగా ముందుకు పోయి నిజాలు చెప్పండి జూనియర అని సీనియర్ అని ఆందోళన పడకండి మనకు అంతా మంచే జరుగుతుంది ఎవరో చెప్పిన మాటలు వినకండి నిరంతరం పోరాడే జర్నలిజం మనం భయపడితే భయపడిస్తేనే ఉంటారు. ఎదురుపడాలి అక్రిడేషన్ జాతర కొనసాగుతుంది కొంతమంది వ్యక్తులు తన పబ్బం గడుపుకోవడానికి అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అనే పదాన్ని వాడుతు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులకు తీరని అన్యాయం చేస్తున్నారు. ఇప్పటికైనా మేలుకోండి లేదంటే అంతే అక్రిడేషన్ ఎంత అక్కు ఉందొ మీ ఐడి కార్డు మీకు కూడా అంత హక్కు ఉంటుంది మర్చిపోకండి జై జర్నలిజం జై జర్నలిస్ట్ వందేమాతరం భారత్ మాతాకీ జై

# సామాజిక విప్లవకారుడు పూలే

**- బడుగుల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయం**
**- అసమానతలకు చదువే ప్రధానమని నమ్మిన పూలే**
**- సామాజిక సమానత్వం కోసం పూలే ఆదర్శనంగా పోరాడాలి**
**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



మేకార్తి దినపత్రిక
కొత్తగూడెం: సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సామాజిక సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే 199వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ పాషా మాట్లాడుతూ..బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించేందుకు చదువు ఒక్కటే ప్రధాన మార్గమని నమ్మిన మహనీయుడు పూలే అని పేర్కొన్నారు. మహిళా విద్య, సామాజిక సమానత్వం కోసం ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని, ఆ ఆశయ సాధన కోసం కంకణబద్ధులై ఉండాలని పిలుపునిచ్చారు. పూలే జీవితం నేటి తరానికి గొప్ప మార్గదర్శి అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, సామాజిక, ప్రజా సంఘాల నాయకులు వంగ వెంకట్, బొమ్మెర శ్రీనివాస్, చందర్ రావు, లింగేశ్ తదితరులు పాల్గొన్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరిభవన్'లో సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జమలయ్య మాట్లాడుతూ కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ఆయన పడిన తపనను కొనియాడారు. నేటి తరానికి పూలే జీవితం ఒక మార్గదర్శి అని, ఆయన ఆలోచనలను గ్రామగ్రామాన తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, అట్టడుగు వర్గాల విముక్తి కోసం పూలే చేసిన పోరాటాన్ని స్మరించుకుంటూ ఆచరించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా శ్రీనివాస్, ఎస్ వి రమణమూర్తి, నేరెళ్ల రమేష్, నాయకులు పి సత్యనారాయణాచారి, గుగులోత్ నగేష్, నదీమ్, సోమయ్య, ఆఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాపై కఠిన చర్యలు

**- 450 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం స్వాధీనం**
**- నిందితులపై క్రిమినల్ కేసులు నమోదు- జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్**

మేకార్తి దినపత్రిక
కొత్తగూడెం:భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ పిడిఎస్ కింద పంపిణీ అయ్యే రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వారిపై జిల్లా యంత్రాంగం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోదని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన సమన్వయ దాడుల్లో మొత్తం 450 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున సుమారు 1.45 గంటల సమయంలో సివిల్ సప్లై అధికారులు, పోలీస్ విభాగం కలిసి నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో భాగంగా ఇల్లెందు మండలం రేపల్లెవాడలోని కోట మైసమ్మ గుడి సమీపంలో అక్రమంగా వాహనాలకు ఎక్కిస్తున్న 200 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఒక లారీ, ఒక బొలెరో వాహనాలను కూడా అదుపులోకి తీసుకుని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు అదేవిధంగా టేకులపల్లి మండలంలో మరో ఘటనలో సుమారు 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని అక్రమంగా ఇతర రాష్ట్రానికి తరలించే ప్రయత్నంలో ఉన్న లారీని అడ్డుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ బియ్యం ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి మళ్లించేందుకు యత్నించినట్లు ప్రాథమిక విచారణలో బయటపడినట్లు తెలిపారు. ఈ రెండు ఘటనలపై సవివర విచారణ కొనసాగుతోందని, సంబంధిత నిందితులపై తెలంగాణ స్టేట్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ కంట్రోల్ ఆర్డర్ నిబంధనలు మరియు భారతీయ న్యాయ సంహిత బి ఎన్ఎస్ కింద కఠినమైన క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయని అదనపు కలెక్టర్ తెలిపారు ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న రేషన్ బియ్యాన్ని దారి మళ్లించడం అత్యంత తీవ్రమైన నేరమని, ఇందులో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. జిల్లాలో ఇలాంటి అక్రమ



కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు నిరంతర తనిఖీలు, దాడులు కొనసాగుతాయని తెలిపారు. ఈ దాడుల్లో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, సివిల్ సప్లై అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించి రేషన్ బియ్యం అక్రమ రవాణా, నిల్వలపై సమాచారం అందించేందుకు ముందుకు రావాలని, సమాచారదారుల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

# బీసీ సంఘం అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**- పూలే విగ్రహం ఏర్పాటు చేయాలని మంత్రి లక్ష్మణ్ కుమార్ ను కోరుదాం : బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు న్యాయవాది జాజాల రమేష్**



మేకార్తి దినపత్రిక
మహాత్మా జ్యోతి రావు పూలే జయంతోత్సవ వేడుకలు జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం కేంద్రంలోని స్థానిక గాంధీ విగ్రహం వద్ద బీసీ సంఘం, అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు, బీసీ సంఘాల ప్రతినిధులు, అంబేద్కర్ సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సామాజిక ఉద్యమాలు, సేవలను కొనియాడారు. సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణ కోసం ఆయన చేసిన కృషి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అనంతరం బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జాజాల రమేష్ మాట్లాడుతూ:ధర్మపురి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ విగ్రహం ఏర్పాటు గురించి మన రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని కలిసి విగ్రహ స్థాపనకు చర్యలు తీసుకోవాలని కోరుదామని, అందరూ కలసి ముందుకు రావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అయ్యోరి రాజేష్, బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు బోగ రమేష్, అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు అరికేల సతీష్, రాష్ట్ర నాయకులు పారపెల్లి రాజమల్లయ్య, అవునురి శ్రీకాంత్, వివిధ పార్టీల నేతలు సంగి శేఖర్, కుంట సుధాకర్, గాజు భాస్కర్, బెజ్జరపు లవన్, పెరుమాండ్ల ఎల్లగౌడ్, సతీష్, మహేందర్,కాంతారావు బీసీ సంఘ నాయకులు అంబేద్కర్ సంఘ నాయకులు తదితరులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జ్యోతిరావ్ పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి.

**- రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

మేకార్తి దినపత్రిక
సమాజంలో అంటరానితనం కుల వ్యవస్థ నిర్మూలన పై పోరాడిన మహనీయులు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నిర్వహించిన వేడుకల్లో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే తీసుకువచ్చిన అనేక సంస్కరణలు అణగారిన వర్గాల పాలిట వరంగా మారాయని అన్నారు. స్వేచ్ఛ సమానత్వం కోసం పూలే చేసిన సేవలు, పోరాటాలను చేశారని గుర్తు చేశారు. మహిళలకు చదువు నేర్పిస్తే సమాజం బాగుంటుందని భావించి తన భార్య సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సావిత్రిబాయి పూలే ద్వారా మహిళలకు చదువు నేర్పించారని మంత్రి లక్ష్మణ్ కుమార్ గుర్తు చేశారు. జ్యోతిరావు పూలే ఆశయ సాధన అందరం కట్టుబడి ఉండాలి అని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ధర్మపురి మున్సిపల్ చైర్మన్ వేముల నాగలక్ష్మి రాజేష్ ( రాజు ) , మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుముల. లావణ్య లక్ష్మణ్ తో పాటు పలువురు మున్సిపల్ కౌన్సిలర్ లు రాయపట్నం సర్పంచ్



రామ్ దేని మొగిలి పలు గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏబీఆర్ జనవందనం పుస్తక ఆవిష్కరణ

**అల్లం బాలకిషోర్ రెడ్డి చేసిన సామాజిక సేవలపై రూపొందించిన పుస్తకం విడుదల**




మేకార్తి దినపత్రిక
కాంగ్రెస్ జిల్లా నాయకులు అల్లం కిశోర్ రెడ్డి--స్వప్న దంపతులు నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలపై రూపొందించిన 'ఏబీఆర్ జనవందనం' పుస్తకాన్ని మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో కాంగ్రెస్ నాయకులు మర్రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అల్లం బాలకిషోర్ రెడ్డి గత నాలుగేళ్లుగా మండలంలోని పలు పేద కుటుంబాలు, నిరుపేద విద్యార్థులు, క్రీడాకారులు,దివ్యాంగులు, వితంతువులకు ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తున్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాల వివరాలను ఈ పుస్తకంలో పొందు పరచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ సర్పంచ్ వీరగొని రాజ్ కుమార్, రాంపూర్ సర్పంచ్ రడం భరత్ కుమార్, మనుగొండ సర్పంచ్ శ్రవణ్, సూర్య తండా సర్పంచ్ రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు..



మేకార్తి దినపత్రిక
జిల్లా కేంద్రంలో మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అదనపు కలెక్టర్ విక్టర్ పాల్గొన్నారు. వారు మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహాత్మ జ్యోతిరావు పూలే ఒక గొప్ప సామాజిక సంస్కర్తగా నిలిచారని, సమానత్వం కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. బాలికల విద్యకు ప్రాధాన్యత ఇచ్చిన తొలి సంస్కర్తల్లో ఆయన ఒకరని, కులవ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో సమానత్వం, విద్యా విస్తరణకు చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అలాగే, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్మన్ ఉమారాణి, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ ఫలితాలలో టాపర్లుగానిలిచిన విద్యార్థులకు అభినందించిన ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి.







మేకార్తి దినపత్రిక ఏప్రిల్ 12 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
ఇంటర్మీడియట్ ఫలితాల్లో, చేర్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాల 50% ఉత్తీర్ణత సాధించింది. ఇందులో, ద్వీజ రెండవ సంవత్సరం విద్యార్థిని అయిన కె. బాలలక్ష్మి 1000కి 977 మార్కులు సాధించగా, మహబూబి బి ద్వీజ రెండవ సంవత్సరం విద్యార్థి 1000కి 955 మార్కులు సాధించి, రెండవ సంవత్సరం విద్యార్థులలో టాపర్‌గా నిలిచారు మరియు పిల్లి సాయి చరణ్ వీజ మొదటి సంవత్సరం విద్యార్థి 432/470 మార్కులు, బియ్య అఖిల జజుజ మొదటి సంవత్సరం విద్యార్థిని 452/500 మార్కులు, వంకాయల వంశీ వీజు మొదటి సంవత్సరం విద్యార్థిని 450/500 మార్కులు సాధించి కళాశాలలో మొదట సంవత్సరం టాపర్లుగా నిలిచినందుకు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. జ్యోతి, విద్యార్థులు మరియు ఉపాధ్యాయులను అభినందించారు.

# జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధికి శుభాకాంక్షల వెల్లువ.

మేకార్తి దినపత్రిక



మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ యువ నాయకునికి అరుదైన పదవి దక్కడం అభినందనీయమని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇటీవలే మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ ని జవహర్ నగర్ మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, తదితరులు శనివారం శ్రీకాంత్ యాదవ్ ను గజమాలతో సన్మానించి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో యువతకు పెద్దపీట వేయడం అభినందనీయమని ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభంజనం కొనసాగుతుందన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలతో తెలంగాణ ప్రభుత్వం జెట్ స్పీడ్ తో ముందుకెళ్లడం ముదా బావమన్నారు. అధికార పార్టీ ప్రతినిధిగా నియమితులైన శ్రీకాంత్ యాదవ్ స్థానికుడు కావడం ఆనందదాయకమన్నారు. అభివృద్ధిలో జవహర్ నగర్ ముందు వరసలో నిలబడడానికి శ్రీకాంత్ యాదవ్ సాయి శక్తుల కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈగ శ్వేతా ముదిరాజ్ ,దళిత కాంగ్రెస్ జిల్లా మహిళా కన్వీనర్ గండి సునీత, మహిళా నాయకులు రేసు లక్ష్మి, సరిత, నాయకులు అనిల్ ముదిరాజ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల వెంకటేశ్వర్లు, రాజు యాదవ్, సాయి కృష్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాల సాధనకు నేటితరం కట్టుబడి ఉండాలి: పిట్టల అర్జున్



మేకార్తి దినపత్రిక

దమ్మపేట :- సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా మహిళల ఆత్మ గౌరవాన్ని పెంచే దిశగా ఉద్యమాలు నిర్మించినవాడు మహాత్మా జ్యోతిరావు పూలే అని సి ఐ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ అన్నారు. పూలె 199 జయంతి సిఐటి యు మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక హామాలి అడ్డావద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ జ్యోతిరావు పూలే జీవితాన్ని గురించి మాట్లాడటం అంటే సమాజంలో నిర్లక్ష్యం చేయబడ్డ కులాలు వర్గాలు తమ కర్తవ్య నిర్వహణకు పునరంకితం కావటమేనని అన్నారు. పూలే ఆశయాలని కలల్ని సాకారం చేయడమే నేటి తరం మీదున్న బాద్యత అని అన్నారు.ఈ కార్యక్రమం లో సి ఐ టి యు మండల కన్వీనర్ మురహరి రఘు, రామకృష్ణ,కోడూరి కృష్ణ, రమేష్, నరసింహారావు, రాఘవయ్య, రాము దారా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే ద్విశత జయంతి వేడుకలు





మేకార్తి దినపత్రిక

మహోన్నత సంఘ సంస్కర్త, అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 200వ జయంతి (ద్విశత జయంతి) వేడుకలు వాంకిడి మండల కేంద్రంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో వాంకిడి సర్పంచ్ చూనార్కర్ సతీష్ ముఖ్య అతిథిగా పాల్గొని పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.సర్పంచ్ ప్రసంగంలోని ముఖ్యాంశాలు:అక్షరమే ఆయుధం సమాజంలో అవిద్య, అజ్ఞానాన్ని పారద్రోలడానికి పూలే గారు చేసిన కృషి అమోఘమని, ముఖ్యంగా మహిళా విద్య కోసం ఆయన పడ్డ తపన నేటి తరానికి ఆదర్శమని సర్పంచ్ కొనియాడారు.కుల వివక్షకు వ్యతిరేకంగా: కుల వివక్ష లేని సమాజాన్ని నిర్మించడమే పూలే గారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.ఆశయ సాధన: పూలే గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా యువత సామాజిక బాధ్యతతో మెలగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాలి సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నూలే నారాయణ ,బాపూరావ్ ,బంబారా సర్పంచ్ బెండరే కృష్ణ ,బీఆరెస్ నాయకులు జాబిరే పెంటూ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు సెల్వట్కార్ పెంటూ , బిజెపి నాయకులు దుర్గం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# గిరిజన ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించడం గర్వకారణం: జిల్లా కలెక్టర్ అంకిత్

**– సమన్వయంతోనే జిల్లాకు రాష్ట్రస్థాయి అవార్డులు వైద్య శాఖకు కలెక్టర్ అభినందనలు**

మేకార్తి దినపత్రిక



కొత్తగూడెం:ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ కార్యక్రమాల్లో ఒక భాగంగా జిల్లా వైద్య విధానం పరిషత్ ఆసుపత్రుల సిబ్బందికి ప్రశంస పత్రాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని శనివారం పాల్వంచ పెద్దమ్మ గుడి సమీపంలోని ఫంక్షన్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై, వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసి, వారి సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంగా ఉన్న జిల్లాలో నాణ్యమైన వైద్య సేవలను అందించడం ఎంతో సవాలుతో కూడుకున్నదైనా, జిల్లా వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం అభినందనీయమని తెలిపారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న ఈ జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ఆరోగ్య స్థితిని మెరుగుపరచడంలో వైద్య శాఖ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు.గతంలో మారుమూల గ్రామాలకు సరైన రహదారి, కమ్యూనికేషన్ సదుపాయాలు లేకపోవడం వల్ల వైద్య సేవలను సమర్థవంతంగా అందించడంలో అనేక సమస్యలు ఎదురయ్యాయని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విస్తృతంగా అందుబాటులోకి రావడంతో చర్ల, గుండాల వంటి దూర ప్రాంతాల్లో కూడా అత్యాధునిక వైద్య సేవలను అందించడం సాధ్యమైందని తెలిపారు. టెలీమెడిసిన్, డిజిటల్ కనెక్టివిటీ, మొబైల్ వైద్య సేవల ద్వారా ప్రజలకు సమయానికి చికిత్స అందించడం సాధ్యమవుతోందని చెప్పారు.ఈ విజయానికి ఆశా కార్యకర్తల నుండి ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, వైద్యులు, జిల్లా స్థాయి అధికారులు వరకు అందరి సమన్వయం ముఖ్య కారణమని కలెక్టర్ అన్నారు . ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించడం వల్లనే జిల్లాకు రాష్ట్ర స్థాయిలో అత్యున్నత అవార్డులు లభించాయని తెలిపారు. ఇది జిల్లాకు గర్వకారణమని అన్నారు.జిల్లా వైద్య శాఖ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగి, రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయితో పాటు దేశ స్థాయిలో కూడా అగ్రస్థానంలో నిలిచేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. వైద్య సేవల నాణ్యతను మరింత మెరుగుపరచడంతో పాటు, ప్రతి పల్లె, ప్రతి గిరిజన ప్రాంతానికి ఆరోగ్య సేవలు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు ప్రస్తుత సంవత్సరంలో సాధించిన విజయాలను కొనసాగిస్తూ, వచ్చే సంవత్సరం కూడా మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు జిల్లాకు తీసుకురావాలని వైద్య సిబ్బందిని ప్రోత్సహించారు. సేవా భావంతో పనిచేసే వైద్య సిబ్బంది వల్లే ప్రజల నమ్మకం పెరుగుతుందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం అత్యంత ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిహెచ్ రవిబాబు, తాసిల్దార్ దారా ప్రసాద్, ఆసుపత్రుల సూపర్డెంట్లు, వైద్యులు, నర్సులు, సిబ్బంది సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలేకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలి ఏరుకొండ రవీందర్ గౌడ్

**– పిఎసిఎస్ మాజీ చైర్మన్ నియోజకవర్గ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్**

మేకార్తి దినపత్రిక

జ్యోతిరావు పూలే ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలి.పూలే ఎజెండా దేశానికి ఎంతో అవసరమని ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఎరుకొండ రవీందర్ అన్నారు.శనివారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు.మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఆధిపత్య వర్గాలు తమ దోపిడి విధానాలకు సామాన్య ప్రజల సమ్మతిని రాబట్టడం కోసమే కృత్రిమంగా చాతురు వర్ణ వ్యవస్థను సృష్టించారని, అందులో దోపిడి చేసే వారికి పై స్థానాలనూ అంటగట్టి సంపద సృష్టి కర్తలైన శ్రామిక వర్గాలకూ శుద్రులు, అతి శూద్రులు అనే పేర్లు తగిలించారని అన్నారు.ఆధిపత్య వర్గాల దురాగతాలను నిరోధించడానికి శ్రామిక వర్గ ప్రజలలో చైతన్యం తీసుకురావడానికి పూలే 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సంస్థను స్థాపించాడని, నిమ్న వర్గాల ప్రజలను కుల దోపిడీ నుంచి విముక్తి చేయడంతో పాటు రైతులు కూలీలను హక్కుల కోసం సంఘటిత పరిచేందుకు ఈ సంస్థ ద్వారా పూలే విశేషంగా కృషి చేశాడని అన్నారు.విద్యా విజ్ఞానం ద్వారానే శూద్ర, అతిశూద్రులు తమ హక్కులను నిలబెట్టుకోగలరని గుర్తించి వారి విద్యా వ్యాప్తి కోసం ప్రత్యేక పాఠశాలలను ఏర్పరచిన మహా నాయకుడు పూలే అని అన్నారు.భారతీయ మహిళా లోకానికి మరియు దళిత వర్గాల స్త్రీలకు సైతం విద్య అందాలనే ఉద్దేశంతో వారికోసం ప్రత్యేక పాఠశాలలు నడిపిన మహానుభావుడు జ్యోతిరావు



పూలే అని కొనియాడారు అలాగే సెంటర్ గవర్నమెంట్ మహాత్మ జ్యోతిరావు పూలే కు భారతరత్న పురస్కారాన్ని కూడా ప్రకటించాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాగెల్లి సామెల్ కాంగ్రెస్ నాయకులు మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, ప్రచార కార్యదర్శి అలువాల రవి ,మూల ప్రసాద్ ,అంజలి రమేష్ ,కోల రమేష్ , కొమ్ము సరోజన, ఆత్మకూరు వీరేందర్, పాత్రికేయులు పెరుమాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేటలో పలు కుటుంబాలు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరిక

మేకార్తి దినపత్రిక

దమ్మపేట మార్కెట్ బజార్ నుండి కుప్పాల నాగరాజు, కుప్పాల రాంబాబు,కుప్పాల లక్ష్మణ్, కుప్పాల భీమయ్య, ఎస్.కె సైదులు వీరితోపాటు 20 కుటుంబాల వారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీలో చేరటం జరిగింది వీరిని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అమర్లపూడి రాము వీరికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా పార్టీలో చేర్చుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి వేలాది ఎకరాల భూమిని పేదలకు పంచిందని అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక రైతాంగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు నిర్వహించిందని ఈ పోరాటాలు అనేక విజయాలు సాధించి ప్రజల పక్షాన నిలబడిందని అన్నారు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నిర్వహిస్తున్న పోరాటాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరారని అన్నారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి గూడు నీడ కల్పిస్తామని, అందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి





ఇస్తామని చెప్పిందని కానీ మండలం పరిధిలో అనేకమంది ఉండటానికి జాగాలేని పేద ప్రజలు అనేకమంది ఉన్నప్పటికీ ఉండటానికి జాగా చూపించలేదని అన్నారు దమ్మపేట గ్రామపంచాయతీ పరిధిలో అనేక ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నప్పటికీ ఆ భూములన్నీ అధికారం చలా ఇస్తున్న బడా బాబులు చేతుల్లోనే ఉన్నాయని అలాంటి భూములను ప్రభుత్వ యంత్రాంగం స్వాధీనం చేసుకొని పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

అలాగే సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అనుబంధ అఖిలభారత ఐక్య రైతు సంఘం ఏఐయుకేఎస్ జాతీయ ప్రధమ మహాసభలు 2026 మే 11,12,13 తేదీలలో ఇల్లందు పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభలకు ముందు మే 11వ తేదీన ఇల్లందు పట్టణంలో వేలాది మంది రైతుల తోటి భారీ ర్యాలీ బహిరంగ సభ నిర్వహిస్తుందని ఈ మహాసభలకు 16 రాష్ట్రాల నుండి 300 మంది ప్రతినిధులు హాజరవుతారని అన్నారు మే 11వ తేదీ న ఇల్లందు పట్టణంలో జరుగుతున్న ర్యాలీ బహిరంగ సభకు దమ్మపేట మండలం నుండి వేలాది మంది రైతులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకురాలు తోవడం దుర్గమ్మ, మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు, అఖిలభారత ఐక్య రైతు సంఘం పాల్వంచ డివిజన్ అధ్యక్షులు పండూరి వీరబాబు, ఏఐపీకేఎంఎస్ జిల్లా నాయకులు కాక వెంకటేష్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల్ నాయకులు లింగాలపల్లి గ్రామ సర్పంచ్ ఓకే అప్పారావు తెల్లం నాగేష్ కొండ్రు లక్ష్మి గంగాధర నాగమణి, సోయం సీతారాములు సున్నం నారాయణ కుంజ లక్ష్ముడు రోక్కోల అనిల్ కుమార్ రాఘవులు సోయం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక

జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ రేగుంట నర్సయ్య ఆధ్వర్యంలో పూలతో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా మోకెనపల్లి సతీష్ మాదిగ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి, మరియు ముఖ్య అతిథులుగా మెరుగు నరేష్ సర్పంచ్ బండమీద కవిత గోపి , మూగల సతీష్, పాల్గొనగా ఈ కార్యక్రమంలో ఓరగంటి రాజయ్య ఎనగందుల నరేష్, ధర్మాజీ గణేష్. వేల్పుల రవి చిత్త రాజయ్య. తదితరులు పాల్గొన్నారు



# ప్రజా ప్రభుత్వం లో నెరవేరిన 20 ఏండ్ల సొంత ఇంటి కల

మేకార్తి దినపత్రిక

మండల పరిధిలో పేరువంచ గ్రామం లో నిరుపేద లైన కోట నాగమణి భర్త రాఘవలు(లేటు) ఇటీవల గృహ ప్రవేశం కాగా శనివారం కిసర అనిత సత్యనారాయణ రెడ్డి,నూతన ఇందిరమ్మా గృహ ప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిసర రవీందర్ రెడ్డి.గ్రామ శాఖ అధ్యక్షులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పేదవారి సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్ లకు అయన కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం గ్రామ పంచాయితీ కి మొదటి విడత గా మంజూరు చేసిన ఇళ్ళు నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహ ప్రవేశం చేస్తున్న లబ్ధిదారులు కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వివిధ నిర్మాణ దశలో ఉన్న వారు కూడా త్వరగా పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశ పండుగలు చేసుకోవాలని చూచించారు.ప్రజా పాలనా లో ప్రతి పేదవాని ఆత్మగౌరవ ప్రతీక సాకారం దిశగా ఇండ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. లబ్ధిదారులు ఇండ్లు పూర్తి చేసుకుంటున్న వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతున్నాయి,కోట్లకుపైగా ఆర్థిక సహాయం జమ చేసి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నది. పండుగ వాతావరణంలో గృహ ప్రవేశాల వేడుకలు సాగుతున్నాయి. సొంత ఇల్లు నిర్మించుకోవాలని ప్రతి ఒక్కరి చిరకాల స్వప్నం. ఆ కల సాకారానికి ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి రూపకల్పన చేసింది. ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయాన్ని నాలుగు విడుతల్లో అందజేస్తుంది. 400 చదరపు అడుగుల నుంచి 600 చదరపు అడుగులలోపు ఇంటి నిర్మాణం చేసుకోవాల్సి ఉంటుంది. 4 దశల్లో గ్రీన్ చానల్ ద్వారా ఆర్థిక సహాయం అందుతుంది. బేస్మెంట్ నిర్మాణం పూర్తైన తర్వాత లక్ష రూపాయల, గోడలు నిర్మిస్తే లక్ష రూపాయలు, స్లాబ్ నిర్మించిన తరువాత 2 లక్షల రూపాయలు, ఇంటి నిర్మాణం పూర్తయిన తర్వాత మరో లక్ష రూపాయలు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ అవుతాయిఅయన తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తో మాట్లాడి ఏప్రిల్ నెలలో రెండువ విడతలో వచ్చే ఇందరమ్మ ఇళ్ల కంటే మరికొన్ని అదనంగా గ్రామానికి మంజూరు చేయించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.లబ్ధిదారులు కిసర అనిత, కోట నాగమణి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తరువాత నాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు



చేశారు. నా ఇల్లు పూర్తి అయింది. ఎంతో సంతోషంగా ఉంది. సొతం ఇంటి కల సాకారానికి సహకారం అందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్ర మార్క,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు,సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టా దయానంద్, గ్రామ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కిసర మధుసూదన్ రెడ్డి,కిసర శ్రీనివాస రెడ్డి,పాశం అప్పయ్య, ఇనపాల రామారావు,అంకిరెడ్డి కృష్ణ రెడ్డి, అంకిరెడ్డి రాఘవరెడ్డి,ఆవల ఏసు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజు వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు..

మేకార్తి దినపత్రిక



ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ ఆద్వర్యంలో ఆరోగ్య వారోత్సవాలు.ముగింపు సందర్భంగా బాన్సువాడ పట్టణ కేంద్రంలోని మాత శిశు సంక్షేమ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యుడు పోచారం శ్రీనివాసరెడ్డి పాల్గొన్నరు. కామారెడ్డి జిల్లా డి సి హెచ్ ఎస్ ఆసుపత్రి సూపరిండెంట్ డా. విజయ భాస్కర్ డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. శవిద్యా పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది.మొదటగా ఆసుపత్రిలో మహాత్మ జ్యోతి రావు పూలే గారి జయంతి సందర్భంగా స్థానిక నాయకులతో కలిసి మహాత్మ జ్యోతి రావు పూలే చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించి శ్రద్ధాంజలి ఘటించిన పోచారం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 7వ తేదీ ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రూరల్ ఏరియాలో అత్యధికంగా సాధారణ డెలివరీలు జరిగిన ఆసుపత్రిగా అవార్డు పొందిన ఆసుపత్రి వైద్యులను, వైద్య సిబ్బందిని అభినందించిన పోచారం

# మహాత్మా జ్యోతిరావు పూలే199వ జయంతి వేడుకలు

**- ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు**

మేకార్తి దినపత్రిక

సింగరేణి,: కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 11 ఏప్రిల్ 2026) రుద్రంపూర్ ఆర్‌సీఓఏ క్లబ్‌లో మహాత్మా జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ ఎం. శాలేం రాజు మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ సభను ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జీఎం ఎం. శాలేం రాజు మాట్లాడుతూ, మహాత్మా జ్యోతిరావు పూలే సమాజంలో అణగారిన



వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు, విద్యా విస్తరణకు చేసిన సేవలు అపారమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టి సమాజంలో సమానత్వం, సౌభ్రాతృత్వం పెంపొందించేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ పూలే సిద్ధాంతాలు నేటి సమాజానికి మార్గదర్శకమని, ఆయన చూపిన దారిలో నడవడం ద్వారా సమాజ అభివృద్ధి సాధ్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిఎం ఎం. షాలెం రాజు ఎస్ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి , ఏజీఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు , అదనపు మేనేజర్ బి. అనంత రామయ్య బిసి డ ఓబిసి ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎస్. షకినాల సమ్మయ్య వి. మల్లికార్జున రావు (బ్రాంచ్ సెక్రటరీ, ఏఐటీయూసీ), ఎం.డి. రజాక్ వైస్ (ప్రెసిడెంట్, ఇంటూ్యసీ), ఎ. ఉపేందర్ బాబు జనరల్ సెక్రటరీ) తదితరులు పాల్గొన్నారు.అధికారులు, బిసి డ ఓబిసి సంఘాల సభ్యులు, ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొని మహాత్మా జ్యోతిరావు పూలే కి పూలమాలలు అర్పించి ఘన నివాళులు అర్పించారు.

# మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలి ఎంపీ వద్దిరాజు

మేకార్తి దినపత్రిక



సుప్రసిద్ధ సామాజిక విప్లవకారులు, గొప్ప సంఘ సంస్కర్త, తత్వవేత్త మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అంటరానితనం,కుల వివక్షకు వ్యతిరేకంగా, జనాభాలో సగభాగం ఉన్న మహిళల విద్యా వికాసం, సమసమాజం కోసం అహర్నిశలు కృషి సల్పిన మహనీయులు పూలేకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించాల్సిందిగా పార్లమెంట్ వేదికగా తాను పోరాడుతానన్నారు.మహాత్మా పూలే జయంతి సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆయన చిత్రపటానికి ఎంపీ రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్షి నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రి వీ.శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ తదితర ప్రముఖులతో కలిసి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర విలేకరులతో మాట్లాడుతూ,పూలేకు భారతరత్న ప్రకటించడం గౌరవంగా, సముచితంగా ఉంటుందన్నారు.జనాభాలో సగ భాగం ఉన్న మహిళలు కూడా చదువుకోవాలని, తద్వారా కుటుంబాలు,దేశం పురోభివృద్ధి చెందుతుందని, అందుకోసం కృషి చేసిన పూలే దార్శనికులని ఎంపీ వద్దిరాజు కొనియాడారు.ఆ మహాత్ముని స్ఫూర్తితో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు అసెంబ్లీ మొట్టమొదటి సమావేశాలలోనే చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్స్ అమలు జరగాలంటూ తీర్మానించి కేంద్రానికి సిఫార్సు చేయడాన్ని ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు.ఈ రిజర్వేషన్స్ అమలు కోసం ఈనెల 16,17,18వతేదీలలో పార్లమెంట్ ప్రత్యేకంగా సమావేశమవుతున్నదని ఆయన తెలిపారు.

# కూతురు అల్లుడి సేవా కార్యక్రమంతో మంధేన వెంకటేష్ పుట్టిన రోజు వేడుకలు

మేకార్తి దినపత్రిక

జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మంధేన వెంకటేష్ పుట్టిన రోజు సేవా కార్యక్రమాల మధ్య సాదాసీదాగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన కూతురు, అల్లుడు బూర్ల స్పందన--ప్రశాంత్ స్థానిక విఠల్‌నగర్‌లోని అమ్మ పరివార్ ఆశ్రమంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు.
ముందుగా ఆశ్రమంలో చిన్నారులతో కలిసి పుట్టిన రోజు వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి వారికి పంచిపెట్టారు. అనంతరం అన్నదానం చేపట్టి పిల్లలకు భోజనం వడ్డించారు.కూతురు--అల్లుడి సేవకు తండ్రి ఆనందం ఈ సందర్భంగా మంధేన వెంకటేష్ మాట్లాడుతూ ఆశ్రమంలో పుట్టిన రోజు జరుపుకోవడం తనకు ప్రత్యేక ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఆశ్రమంలోని పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తన పుట్టిన రోజు సందర్భంగా కూతురు, అల్లుడు ఈ విధంగా సేవా కార్యక్రమం నిర్వహించడం తనకు ఆత్మసంతృప్తిని కలిగించిందని చెప్పారు. ఆశ్రమ నిర్వాహకులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలకు సహకరిస్తామని తెలిపారు. ప్రజా సేవలో ముందుండే నాయకుడు రాష్ట్ర ఓబీసీ విభాగం నాయకుడు సుతారి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ.మంధేన వెంకటేష్ విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ వివిధ బాధ్యతలను సమర్థంగా నిర్వర్తిస్తున్నారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపుతున్న



కృషి అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ హితాన్ని లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్న ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆడెపు రాజమల్లు, సిరంగి విజయ్, రమ్య, మంతెన పద్మావతి, శ్రీనాగ్, హరీష్, అనిల్, సాయి, మణిశ్వర్, మోను తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు అక్షరజ్యోతి పూలే

**- జ్యోతిరావు పూలే జీవితం ఎందరికో ఆదర్శం**
**- జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

మేకార్తి దినపత్రిక

కొత్తగూడెం: అణగారిన వర్గాలకు అక్షర జ్యోతిలా మారిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని జై భీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.శనివారం జిల్లా పార్టీ కార్యాలయం వద్ద పూలే 199వ జయంతి వేడుకలు నిర్వహించారు.ఈ సంధర్భంగా కామేష్ పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ



విద్యతోనే అభివృద్ధి జరుగుతుందని పూలే భావించారని,అక్షరాలను ఆయుధంగా చేసుకుని అణగారిన వర్గాల విద్యాభివృదికి కృషి చేశారని,సమసమాజ స్థాపన కోసం పూలే చేసిన పోరాటాలు చూపిన కార్యదీక్షత ఎందరికో ఆదర్శనీయమని కొనియాడారు.పూలే సంఘ సంస్కరణలు తీసుకువచ్చే క్రమంలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నారని పేర్కొన్నారు.తనతో పాటు తన సహచరురాలు సావిత్రిభాయి పూలేకు విద్యాబుద్ధులు నేర్పించి ఉపాధ్యాయురాలిని చేశారని,పూలే దంపతులు 54 విద్యాలయాలు నిర్మించారని కొనియాడారు.మహిళల హక్కులు,విద్యా బోధన,సతీ సహగమనికి వ్యతిరేకంగా పోరాడి,స్త్రీలకు పునర్వివాహలు జరిపించారన్నారు.నేటి యువత అయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు,జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరు నాయక్,అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్,కొండా విజయ్ భాస్కర్,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ శుభ కార్యక్రమాలలో పాల్గోని ఆశీర్వధిశీచిన జిల్లా భా.ర.స నాయకులు సోయం వీరభద్రం

మేకార్తి దినపత్రిక



1)దమ్మపేట మండలం కొమ్ముగుడెం గ్రామంలో సోయం లక్ష్ముడు-దుర్గమ్మ గారి దంపతుల కుమారుడు "సాయికుమార్-సరిత" వివాహ వేడుకలో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించను 2) అశ్వరావుపేట మండలం జమ్మిగూడెం గ్రామంలో పెన్నడ చిట్టిబాబు-వెంకట సత్యవతి దంపతుల రవీంద్రబాబు వివాహ కార్యక్రమం కి హాజరు నూతన వరుడిని ఆశీర్వధిశీచి శుభాకాంక్షలు తెలియాజేసాను ఈ కార్యక్రమంలో కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి,ఉప సర్పంచ్ బుద్దుల శ్రీను బి.ఆర్.ఎస్ నాయకులు సోయం రాజబాబు,ఎర్రయ్య,వెంకన్నబాబు,కీసరి మల్లికార్జునరావు,బుద్దుల వెంకటేష్,పెన్నడ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com